## క్లుప్తంగా

### వినాయక నిమజ్జన ప్రాంతాల పరిశీలన



నిజామాబాద్‌అర్బన్‌: నగరంలోని వినాయక విగ్రహాల నిమజ్జనానికి సంబంధించి ప్రత్యేక ఘట్లను సోమవారం మున్సిపల్‌ కమిషనర్‌ మకరందు పరిశీలించారు. వినాయకనగర్‌లోని వినాయకుల బావి, గూపన్‌పల్లివాగు, ఎల్లమ్మ గుట్ట వాగు వద్ద ఘట్లను పరిశీలించారు. సంబంధిత సిబ్బందికి తగిన ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. ఆయా ప్రాంతాలలో రాకపోకలు ట్రాఫిక్‌ ఇబ్బంది లేకుండా తగిన చర్యలు తీసుకుంటామన్నారు. మున్సిపల్‌ సిబ్బంది తదితరులు ఉన్నారు.

### పారిశుధ్య పనులు చేపట్టాలి



నిజామాబాద్‌ రూరల్‌: నగరంలో పారిశుధ్య పనులు సక్రమంగా చేపట్టాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పెద్ది వెంకట్రాములు కోరారు. నగరంలోని జిల్లా కార్యాలయంలో సోమవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఇప్పటికే జిల్లావ్యాప్తంగా సీజనల్‌ వ్యాధులతో ప్రజలు మంచాన పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు స్పందించి మెడికల్‌ క్యాంపులు పెడుతూ అన్ని రకాల మందులు అందుబాటులో ఉంచాలని సూచించారు. నాయకులు కట్ట నరేష్‌, చిదుగు శేఖర్‌ తదితరులు పాల్గొన్నారు.

### బిర్యానీలో కోడి ఈకలు

నిజామాబాద్‌అర్బన్‌: నగరంలోని ఓ రెస్టారెంట్‌లో సోమవారం బిర్యాని తినేందుకు వచ్చిన కస్టమర్‌కు బిర్యానీలో కోడి ఈకలు వచ్చాయి. నందిపేటకు చెందిన కుటుంబీకులు బిర్యాని దర్బార్‌ ఫ్యామిలీ రెస్టారెంట్‌లో బిర్యాని తినేందుకు ఆర్డర్‌ ఇచ్చారు.బిర్యానీ రాగానే తినేందుకు సిద్ధమవుగా అందులో కోడి ఈకలు కనిపించడంతో కంగుతిన్నారు. వారు మున్సిపల్‌ అధికారులకు తెలియజేయగా..అధికారులు హోటల్‌ను తనిఖీ చేసి, సిబ్బందిని హెచ్చరించారు. హోటల్‌కు రూ. 5వేల జరిమానా విధించారు.

### అన్నదాతలకు సన్మానం



నిజామాబాద్‌నాగారం: నగరంలోని ప్రగతినగర్‌లోగల మున్నూరుకాపు కల్యాణ మండపంలో సోమవారం మున్నూరు కాపు ఉద్యోగులు, విశ్రాంత ఉద్యోగుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఎడ్ల పొలాల అమావాస్యను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలో పంటలను పండించడంలో ప్రతిభ చాటుతున్న రైతులను సన్మానించారు. మున్నూరు కాపు ఉద్యోగులు, విశ్రాంత ఉద్యోగుల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు తోట రాజశేఖర్‌, కార్యదర్శి ఆబ్బాపూర్‌ రవీంద్ర పటేల్‌, కోశాధికారి భాశెట్టి సురేష్‌ పటేల్‌, ఆకుల ప్రసాద్‌ పటేల్‌, బూసా ఆంజనేయ పటేల్‌, హరిచరణ్‌ పటేల్‌, పరిగి సాయికుమార్‌, సల్ల సత్యనారాయణ, సాయిరెడ్డి పటేల్‌, మోహన్‌ పటేల్‌, ప్రసాద్‌ పటేల్‌ తదితరులు పాల్గొన్నారు.

### ఘనంగా ఎడ్ల పొలాల అమావాస్య



నిజామాబాద్‌ రూరల్‌: నగరంతోపాటు రూరల్‌ మండలంలో సోమవారం రైతులు ఎడ్ల పొలాల అమావాస్య పండుగను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఎడ్లను పట్టు వస్త్రాలతో అలంకరించి పూజలు నిర్వహించి, నైవేద్యం సమర్పించారు. ఎడ్లు లేనివారు మట్టితో ఎడ్ల ప్రతిమలను తయారు చేసి పూజలు చేశారు.

### విధుల్లో చేరిన ఈఎస్‌

ఖలీల్‌వాడి: వ్యక్తిగత సెలవుపై వెళ్లిన నిజామాబాద్‌ ఎక్సైజ్‌ సూపరింటెండెంట్‌ మల్లారెడ్డి సోమవారం తిరిగి విధుల్లో చేరారు. 20 రోజుల పాటు సెలవుపై వెళ్లిన వచ్చిన ఆయన ఇన్‌చార్జిగా ఉన్న ఎన్‌ఫోర్స్‌మెంట్‌ ఏడీ చందుభానునాయక్‌ నుంచి బాధ్యతలను తీసుకున్నారు.

### విద్యుత్‌షాక్‌తో గేదె మృతి

సుభాష్‌నగర్‌: నిజామాబాద్‌ కార్పొరేషన్‌ పరిధిలోని అమ్మ వెంచర్‌ సమీపంలో సోమవారం ఎల్లమ్మగుట్టలోని న్యాలం పెద్ద ఒడ్డెన్నకు చెందిన గేదె విద్యుత్‌ షాక్‌తో మృతిచెందింది. అమ్మ వెంచర్‌ దగ్గర గేదె మేత మేస్తుండగా, పక్కనే ఉన్న ఎలక్ట్రిసిటీ వైర్లు తెగి గేదెకు తగిలింది. దీంతో విద్యుత్‌ షాక్‌తో గేదె మృత్యువాత పడింది. విద్యుత్‌ అధికారుల నిర్లక్ష్యం కారణంగానే గేదె మృత్యువాత పడిందని, ప్రభుత్వమే న్యాయం చేయాలని రైతు న్యాలం పెద్ద ఒడ్డెన్న కోరారు.



బాడ్సి పెద్దవాగు వద్ద చెత్తాచెదారం తొలగింపును పరిశీలిస్తున్న ఎంపీడీవో రాములు



మోపాల్‌లో వర్షాలపై సమీక్షిస్తున్న మండల ప్రత్యేకాధికారి సురేష్‌కుమార్‌



రామడుగు ప్రాజెక్టును పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్‌ అంకిత్‌



అలుగు పారుతున్న కంజర్‌ పెద్ద చెరువు



ఎల్లమ్మకుంట వద్ద నేలకొరిగిన విద్యుత్‌ స్తంభాన్ని పరిశీలిస్తున్న అధికారులు..



నిండుకుండలా మారిన డిచ్‌పల్లి ఖిల్లా చెరువు



అలుగు పారుతున్న సుద్దపల్లి చెరువు

# అధికారుల క్షేత్రస్థాయి పర్యటన



దుబ్బాకలో అలుగు పారుతున్న పెద్ద చెరువు

- వర్షాలకు నిండిన చెరువులు, వాగుల పరిశీలన
- దెబ్బతిన్న రోడ్లు, వంతెనల వద్ద సహాయక చర్యలు చేపట్టిన సిబ్బంది
- పునరావాస కేంద్రాలకు వరద బాధితుల తరలింపు

సాక్షి నెట్‌వర్క్‌: నిజామాబాద్‌ అర్బన్‌, రూరల్‌ నియోజకవర్గాల్లో గత మూడురోజులుగా కురుస్తున్న వర్షాలకు చెరువులు, కుంటలు నిండుకుండలా మారి అలుగులు పారుతున్నాయి. వాగులు వరద నీటితో ఉధృతంగా ప్రవహిస్తున్నాయి. అలాగే పలు చోట్ల వరద ఉధృతికి రహదారులు, వంతెనలు కొట్టుకుపోయాయి. పలు ప్రాంతాల్లో పంటలు నీట మునిగాయి. ఈనేపథ్యంలో సోమవారం అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి, పరిస్థితిని పరిశీలించారు. సిబ్బందితో మాట్లాడి సహాయక చర్యలు చేపట్టారు. లోతట్టు ప్రాంతాలు, శిథిలావస్థ నివాసాల్లో ఉంటున్న ప్రజలను అధికారులు పునరావాస కేంద్రాలకు తరలించారు.ధర్పల్లి మండలంలోని రామడుగు ప్రాజెక్టును అదనపు కలెక్టర్‌ అంకిత్‌ పరిశీలించారు. మరో రెండు రోజులపాటు భారీ వర్షాలు ఉండడంతో అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఎలాంటి విపత్కర పరిస్థితినైనా ఎదుర్కొనేందుకు జిల్లా యంత్రాంగం సిద్ధంగా ఉందన్నారు. అధికారులు సమన్వయంతో పనిచేసి ప్రజలకు సహాయ సహకారాలు అందించాలని పేర్కొన్నారు. రామడుగు ప్రాజెక్ట్‌లోకి పది వేల క్యూసెక్కుల ఇన్‌ఫ్లో వచ్చి చేరుతుంది. ప్రాజెక్టు నిండిపోవడంతో రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. మోపాల్‌ మండలం బాడ్సి పెద్దవాగు ఉధృతంగా ప్రవహిస్తుండటంతో రింగుల్లో తట్టుకున్న చెత్తాచెదారాన్ని ఎంపీడీవో రాములు పర్యవేక్షణలో జేసీబీ ద్వారా తొలగించారు. వర్షాలకు ఎల్లమ్మకుంట శివారులో విద్యుత్‌స్తంభం నేలకొరగగా, ఏఈ బాబా శ్రీనివాస్‌ అక్కడికి సిబ్బందితో చేరుకుని మరమ్మతులు చేపట్టి విద్యుత్‌ సరఫరా చేపట్టారు. బైరాపూర్‌ శివారులో వెంకట్రాంనాయక్‌ తండా వద్ద పీఆర్‌ రోడ్డు కోతకు గురైంది. ఏఈ మౌనిక, స్థానిక నాయకులు రోడ్డును పరిశీలించారు. చెరువులు, వాగులు, రోడ్లు, గ్రామాల్లో పరిశుభ్రత, విద్యుత్‌, వైద్యారోగ్యం, తదితర అంశాలపై వివరాలను ఎంపీడీవో రాములు, తహసీల్దార్‌ రాములు, ఇతర శాఖల అధికారులను అడిగి తెలుసుకున్నారు. సిరికొండ మండలం కొండూర్‌ వద్ద లోలెవల్‌ వంతెనపై నుంచి వాగు పొంగి ప్రవహిస్తోంది. గ్రామానికి చెందిన మినుకురు నారాయణ అనే వ్యక్తి బైక్‌పై వాగు దాటే ప్రయత్నం చేయగా వరద ఉధృతికి బైక్‌తో సహ వాగులో పడిపోయాడు. ఈత కొట్టుకుంటు ఒడ్డుకు చేరాడు. బైక్‌ వాగులో కొట్టుకుపోయింది. వివిధ గ్రామాల్లో 200 ఎకరాల వరకు పంటలకు నష్టం వాటిల్లినట్లు ప్రాథమికంగా అంచనా వేసినట్లు ఏవో నర్సయ్య తెలిపారు.

## ప్రజలు అప్రమత్తంగా ఉండాలి..

- నిజామాబాద్‌ అర్బన్‌ ఎమ్మెల్యే ధన్‌పాల్‌ సూర్యనారాయణ

సుభాష్‌నగర్‌: భారీగా కురుస్తున్న వర్షాల కారణంగా అత్యవసరమైతే తప్ప ఎవరూ బయటకు రావొద్దని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని నిజామాబాద్‌ అర్బన్‌ ఎమ్మెల్యే ధన్‌పాల్‌ సూర్యనారాయణ ఒక ప్రకటనలో విజ్ఞప్తిచేశారు. వర్షాలతో ఇబ్బందులుంటే నగరవాసులు తన క్యాంపు కార్యాలయం నెంబర్‌ 83090 38027కు, అలాగే కలెక్టరేట్‌లో ఏర్పాటుచేసిన కంట్రోల్‌ రూం నెంబర్‌ 08462–220183కు సమాచారం ఇవ్వాలని సూచించారు. ఎలాంటి ప్రాణనష్టం జరగకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. తాగునీరు కలుషితమయ్యే అవకాశం ఉన్నందున జాగ్రత్తలు తీసుకుని స్వచ్ఛమైన తాగునీటిని సరఫరా చేయాలని అధికారులకు సూచించారు. విద్యుత్‌ స్తంభాలు, విద్యుత్‌ తీగలను ముట్టుకోవద్దని, ఏమైనా సమస్య ఉంటే విద్యుత్‌శాఖ అధికారులకు సమాచారమివ్వాలని ప్రజలకు సూచించారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో వ్యవహరిస్తూ సహాయక చర్యలు చేపట్టాలని విజ్ఞప్తిచేశారు.











తాళ్లరామడుగులో రోడ్డుపై నిలిచిన నీరు.. గడ్కోల్‌ కప్పలవాగు వద్ద కొట్టుకుపోయిన అప్రోచ్‌ రోడ్డు.. బాలానగర్‌లో ప్రజలతో మాట్లాడుతున్న అధికారులు.. ఎస్సారెస్పీ వద్ద విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్‌ అన్వేష్‌రెడ్డి, నిర్మల్‌ ఎస్పీ జానకీ షర్మిల.. గౌరారంలో కూలిన ఇల్లు

## యుద్ధప్రాతిపదికన విద్యుత్‌ మరమ్మతులు





నగరంలో వర్షంలో విద్యుత్‌ మరమ్మతులు చేపడుతున్న కార్మికులు

సుభాష్‌నగర్‌: మూడ్రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షంలోనూ విద్యుత్‌ సమస్యలు రాకుండా అధికారులు, సిబ్బంది రాత్రి, పగలూ లేకుండా యుద్ధప్రాతిపదికన మరమ్మతులు చేపడుతున్నారు. జిల్లాలోని ఆయా మండలాలు, పట్టణాల్లో విద్యుత్‌ అధికారులు, సిబ్బంది ఉదయం, సాయంత్రం, రాత్రి షిఫ్టులుగా విడిపోయి వినియోగదారులకు నిరంతరాయంగా విద్యుత్‌ సరఫరా చేస్తుండటంపై ప్రజలు హర్షం వ్యక్తంచేస్తూ అభినందిస్తున్నారు. విద్యుత్‌ సరఫరాలో అంతరాయం ఏర్పడినట్లు సమాచారం అందిన వెంటనే సిబ్బంది స్పందించి సరఫరాను పునరుద్ధరిస్తున్నారు. ఈసందర్భంగా విద్యుత్‌ కార్మికులు, ఉద్యోగులను టీజీఎన్‌పీడీసీఎల్‌ సీఎండీ వరుణ్‌రెడ్డి అభినందించారు.



పనులను పర్యవేక్షిస్తున్న అధికారులు

## పండుగలను శాంతియుతంగా జరుపుకోవాలి



నగరంలో మాట్లాడుతున్న పోలీసులు



రూరల్‌ మండలంలో..

ఖలీల్‌వాడి: ప్రజలు పండుగలను శాంతియుతంగా జరుపుకోవాలని ఎస్సై యాసిన్‌ ఆరాఫత్‌ సూచించారు. నగరంలోని రెండో టౌన్‌ పోలీస్‌స్టేషన్‌ పరిధిలోగల బర్కత్‌పురాలో సోమవారం ఆయన శాంతి కమిటీ సమావేశం నిర్వహించారు. ఎస్సై మాట్లాడుతూ.. అన్ని వర్గాల ప్రజలు సోదరభావంతో మెలగాలన్నారు. హిందు, ముస్లిం పెద్దలు పాల్గొన్నారు.

**రూరల్‌ మండలంలో..**

నిజామాబాద్‌ రూరల్‌: రూరల్‌ మండలంలోని చక్రధర్‌నగర్‌ తండాలో సోమవారం రూరల్‌ సౌత్‌ సీఐ సురేష్‌కుమార్‌, ఎస్సై ఆరీఫ్‌లో అన్ని మతాల వారితో శాంతి సమావేశం నిర్వహించారు. వినాయక చవితి నేపథ్యంలో పండుగ పూట డీజేలకు అనుమతి లేదని, అదే విధంగా అవాంఛనీయ సంఘటనలు జరిగితే సాహించేది లేదని వారికి హెచ్చరించారు. వినాయక మండపాలు ఏర్పాటు చేసుకునే వారు ముందస్తుగా స్టేషన్‌లో సమాచారం అందించాలని వివరించారు.

### హాకీ పోటీలకు ఎంపిక



సిరికొండ: ఆల్‌ ఇండియా జోనల్‌ హాకీ టోర్నమెంట్‌కు మండలంలోని తూంపల్లికి చెందిన ఇద్దరు క్రీడాకారులు ఎంపికై నట్లు జెడ్పీహెచ్‌ఎస్‌ పీడీ నాగేష్‌ తెలిపారు. గత నెలలో నిర్వహించిన సౌత్‌ జోన్‌ క్యాంపులో అగ్గు మనోజ్‌, కంచర్ల అక్షయలు ప్రతిభ కనబర్చి జట్టుకు ఎంపికయ్యారు. ఝార్ఖండ్‌ రాష్ట్రం రాంచీలో ఈ నెల 7వరకు జరిగే ఆల్‌ ఇండియా జోనల్‌ హాకీ టోర్నమెంట్‌లో వీరు పాల్గొననున్నారు. విద్యార్థుల ఎంపికపై గ్రామస్తులు, హాకీ అసోసియేషన్‌ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు గంగారెడ్డి, రమణ హర్షం వ్యక్తం చేశారు.

**బంగారం ధరలు (10గ్రాములు)**

| | | | |
|---|---|---|---|
| 24 క్యారెట్స్‌ | 74,400 | వెండి (కిలో) | 90,200 |
| 22 క్యారెట్స్‌ | 68,635 | – నిజామాబాద్‌ బిజినెస్‌ | |

**కూరగాయల ధరలు(రూ.)**

| | హోల్‌సేల్‌ | రిటైల్‌ | | హోల్‌సేల్‌ | రిటైల్‌ |
|---|---|---|---|---|---|
| టమాట | 10 | 20 | గాజరుగడ్డ | 30 | 50 |
| బెండకాయ | 20 | 40 | పచ్చిమిర్చి | 15 | 30 |
| బీరకాయ | 35 | 50 | దోసకాయ | 15 | 30 |
| దొండకాయ | 25 | 50 | ఆలుగడ్డ | 30 | 50 |
| చిర్రిసుకాయ | 50 | 70 | గోబిగడ్డ | 20 | 40 |
| కాకరకాయ | 40 | 60 | గోబిపువ్వు | 30 | 50 |
| వంకాయ | 30 | 50 | బీట్‌రూట్‌ | 30 | 50 |
| పాలకూర | 80 | 120 | కరివేపాకు | 40 | 60 |
| మెంతికూర | 80 | 120 | చామగడ్డ | 40 | 60 |
| కొత్తిమీర | 150 | 200 | గోరుచిక్కుడు | 30 | 50 |
| పుదీనా | 50 | 75 | చిక్కుడుకాయ | 45 | 70 |
| క్యాప్సికం | 40 | 60 | | | |

– సుభాష్‌నగర్‌

**మాంసం ధరలు**

| | | | |
|---|---|---|---|
| చికెన్‌ | ధరలు (కిలోకు) | డ్రెస్సడ్‌ | 160 |
| | | లైవ్‌ | 100 |
| స్కిన్‌లెస్‌ | 200 | మటన్‌ | 800 |

## వైఎస్సార్‌కు ఘన నివాళి



నగరంలో వైఎస్సార్‌ చిత్రపటానికి పూలమాలలు వేస్తున్న కాంగ్రెస్‌ నేతలు

సాక్షి నెట్‌వర్క్‌: నిజామాబాద్‌ అర్బన్‌, రూరల్‌ నియోజకవర్గాల్లో సోమవారం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌ దివంగత ముఖ్యమంత్రి వైఎస్‌ రాజశేఖర్‌ రెడ్డి వర్ధంతి కార్యక్రమాన్ని కాంగ్రెస్‌ శ్రేణులు, వైఎస్సార్‌ అభిమానులు ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఆయా మండలాలు, గ్రామాల్లోని వైఎస్సార్‌ విగ్రహాలు, చిత్రపటాలకు వారు పూలమాలలు వేసి, ఘన నివాళులు అర్పించారు. పలు గ్రామాల్లో సేవా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం పలువురు వక్తలు మాట్లాడుతూ.. రైతులకు సంక్షేమ పథకాలతో వ్యవసాయాన్ని పండుగ చేసిన మహనీయుడు వైఎస్సార్‌ అన్ని పేర్కొన్నారు. ఆయన చేసిన సేవలు మరువలేనివని అన్నారు. డిచ్‌పల్లిలోని సాక్షి యూనిట్‌ కార్యాలయంలో, నగరంలోని సాక్షి కార్యాలయంలో సిబ్బంది వైఎస్సార్‌ చిత్రపటాలకు పూలమాలలు వేసి, నివాళులు అర్పించారు.



డిచ్‌పల్లిలోని సాక్షి యూనిట్‌ కార్యాలయంలో..



సిరికొండలో..



నగరంలోని సాక్షి కార్యాలయంలో..

## క్రీడాకారులకు బెల్ట్‌ గ్రేడింగ్‌ పోటీలు



మోపాల్‌(నిజామాబాద్‌రూరల్‌): నగరశివారులోని బోర్గాం(పి)లోగల బిగ్‌ ఫైటర్స్‌ తైక్వాండో హబ్‌ అకాడమీ ఆధ్వర్యంలో క్రీడాకారులకు సోమవారం బెల్ట్‌ గ్రేడింగ్‌ పోటీలు నిర్వహించారు. సుమారు 50 మంది క్రీడాకారులు పోటీల్లో పాల్గొని తమ ప్రతిభను కనబర్చారు. కోచ్‌ డాక్టర్‌ అబ్దుల్లా ఫారూఖ్‌ విద్యార్థులకు బెల్టులు ప్రదానం చేశారు. కోచ్‌ నరహరి నాయక్‌, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

### వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లిష్‌



**ఉషా ప్రసాద్‌ మల్టీప్లెక్స్‌ (గీతా ఏషియన్‌)**

| | |
|---|---|
| స్క్రీన్‌-2 | సరిపోదా శనివారం(తెలుగు)- 1.00, 4.10, 7.20 ,10.30 |
| స్క్రీన్‌-3 | గబ్బర్‌సింగ్‌(తెలుగు)-10.30, 1.30 4.30,7.30,10.30 |

**పీవీఆర్‌ మల్టీప్లెక్స్‌ (వేణు మాల్‌)**

| | |
|---|---|
| స్క్రీన్‌-1 | తంగలాన్‌(తెలుగు)-11.50<br>సరిపోదా శనివారం-3.10,6.45,10.20 |
| స్క్రీన్‌-2 | స్త్రీ-2(హిందీ)-12.15,3.30,6.45<br>గబ్బర్‌సింగ్‌(తెలుగు)-10.20 |
| స్క్రీన్‌-3 | కాలం రాసిన కథలు -10.05<br>కమిటీకుర్రోళ్లు(తెలుగు)--1.10<br>నేను కీర్తన(తెలుగు)-4.25<br>ఆయ్‌(తెలుగు)-7.40<br>స్త్రీ-2(హిందీ)-10.45 |
| స్క్రీన్‌ -4 | సీతారాం సిత్రాలు(తెలుగు)-9.40<br>సరిపోదా శనివారం(తెలుగు)-12.30<br>తంగలాన్‌(తెలుగు)-4.05<br>డిమోంటీకాలనీ-2 -7.25,10.35 |
| లలితామహల్‌ | సరిపోదా శనివారం(తెలుగు) |
| దేవి | తంగలాన్‌ -11.00,2.15,6.00<br>గబ్బర్‌సింగ్‌(తెలుగు)- 9.15 (రాత్రి) |
| నటరాజ్‌ | గబ్బర్‌సింగ్‌(తెలుగు) |
| విజయ్‌ | గబ్బర్‌సింగ్‌(తెలుగు) |